క్లుప్తంగా

ముగిసిన శిక్షణ

కల్వకుర్తిరూరల్: పట్టణంలో మండలంలోని తర్నికల్ గ్రామ భవన నిర్మాణ కార్మికులకు న్యాక్ సంస్థ నిర్వహించిన శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న కార్మికులను ఐఎన్‌టీయూసీ ఉమ్మడి రాష్ట్రాల కార్యదర్శి తర్నికల్ సర్పంచ్ పాండుగౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పనిలో నైపుణ్యత సాధించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ మహేందర్ రావు, న్యాక్ సంస్థ ప్రతినిధి రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, వెంకటయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఓఎస్పీ సర్వే



తాడూరు: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఓఎస్పీ సర్వే ముమ్మరం చేశారు. శుక్రవారం మండలంలోని అల్లాపూర్ పాఠశాల పరిధిలోని బడి ఈడు పిల్లల సర్వే కొనసాగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బడి బయటి పిల్లల వివరాలు సేకరించి బడిలో చేర్పిస్తున్నట్లు తెలిపారు. 6–14 ఏళ్లలోపు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకోవద్దన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ నరేందర్ పాల్గొన్నారు.

నేరాల అదుపునకు చర్యలు



చారకొండ: నేరాల అదుపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వెల్దండ సీఐ సోమ నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు లేకుండా చూడాలని ఎస్‌ఐ రవికి సూచించారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రేపు మశమ్మ స్మారక పురస్కారం అందజేత

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హాల్‌లో ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత్రి, సామాజిక ఉద్యమకారిణి వినోదిని మాదాసుకు ప్రదానం చేస్తున్నట్లు పురస్కార కమిటీ చైర్మన్ ఎదిరేపల్లి కాశన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు నిర్వహించే పురస్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ చింతకింది కాశీం హాజరవుతారని పేర్కొన్నారు. జోగిని, సిడే, వంటి సామాజిక దురాచారాల నిర్మూలనకు డా.వినోదిని కృషి చేశారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

చారకొండ: మండల కేంద్రానికి చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ విద్యాధరి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్, నాయకులు శ్రీనివాసులు, వెంకటయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీ నాయకుల సంబరాలు

కొల్లాపూర్: సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ కార్మిక సంఘం విజయం సాధించడంతో శుక్రవారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఆ సంఘం నాయకులు సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. సంబరాలకు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌ఎండీ ఫయాజ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌లు హాజరై మాట్లాడారు. కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు చేసే కార్మిక సంఘం ఏఐటీయూసీ ఒక్కటేనని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు యూసూఫ్, డి.వెంకటస్వామి, కురుమయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల ఫీజు గడువు పెంచాలి

కొల్లాపూర్: ఇంటర్ పరీక్షల ఫీజు గడువు పెంచాలని గాయత్రీ విద్యా సంస్థల చైర్మన్ సురగాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో ఇంటర్‌బోర్డు కార్యదర్శి శృతి ఓజాను మర్యాదపూర్వకంగా కలిశారు. సకాలంలో పరీక్షల ఫీజులు చెల్లించలేక పోయారని, వారికి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు.



పెంట్లవెల్లి మండలం కొండూరులో



పెద్దకొత్తపల్లి వెన్నచర్లలో



కల్వకుర్తిరూరల్ మండలం తోటపల్లిలో



దోమలపెంటలో

కొనసాగుతున్న ప్రజాపాలన

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం పలు గ్రామాల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు.

■ నాగర్‌కర్నూల్‌రూరల్ మండలంలోని పెద్దముద్దునూరులో 386, మంతటి గ్రామసభలో 401 దరఖాస్తులు అందాయి. మంతటిలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీఓ కోటేశ్వర్ పాల్గొన్నారు. తహసీల్దార చంద్రశేఖర్ ఉన్నారు.

■ అచ్చంపేట మండలం సిద్దాపూర్, పద్మారంతండా, మన్నెవారిపల్లి, మర్లపాడుతండా, పలకపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది.సిద్దాపూర్ సర్పంచ్ కవిత, ఎంపీడీఓ, మాజీ సింగిల్‌విండో చైర్మన్ మనోహర్, భారతయ్య, రాఘవులు, పంచాయతీ సెక్రటరీ బీముడు తదితరులు పాల్గొన్నారు.

■ కల్వకుర్తి టౌన్ మున్సిపాలిటీలోని 22 వార్డులకు కలిపి 1,832 దరఖాస్తులు వచాయని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ శుక్రవారం తెలిపారు.

■ కొల్లాపూర్ రూరల్ మండలంలోని కుడికిల్లలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ బోజ్యనాయక్, జెడ్పీటీసీ సభ్యులు భాగ్యమ్మలు ప్రారంభించారు. ఎంపీడీఓ చెన్నమ్మ, తహసీల్దార్ శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ జ్యోతి సింగిల్ విండో డైరెక్టర్ రఘుపతి రావు, పంచాయతీ కార్యదర్శి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

■ పెద్దకొత్తపల్లి వెన్నచర్ల, చంద్రకల్, సాతాపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ హాజరయ్యారు. జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, సర్పంచ్‌లు రాధా, బాలనర్సింహా, పార్వతమ్మ, ఎంపీటీసీ రవికుమార్, ఇందిర, వెంకటయ్య పాల్గొన్నారు.

■ కల్వకుర్తిరూరల్ మండలంలోని తోటపల్లి, రఘుపతిపేట గ్రామాల్లో గ్రామ సభలను ఆర్డీఓ శ్రీనునాయక్ తనిఖీ చేశారు. దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఎంపీడీఓ ఆంజనేయులు తహసీల్దార్ ఇబ్రహీం, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, ఎంఈఓ బాసూనాయక్ తదితరులు ఉన్నారు.

■ తాడూరు మండలంలోని ఐతోలు, యాదిరెడ్డిపల్లి గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఇంద్రకల్, యాదిరెడ్డిపల్లి గ్రామాలలో కలిపి 870 దరఖాస్తులు అందినట్లు మండల ప్రత్యేక అధికారి జెడ్పీ సీఈఓ ఉష దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఎంపీడీఓ గంగమోహన్, తహసీల్దార్ ప్రమీల, సర్పంచ్‌లు ప్రవీణ్‌రెడ్డి, హిందుమతి ఉన్నారు.

■ పెంట్లవెల్లి మండలంలోని కొండూరు, గోప్లాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నల్లపోతుల గోపాల్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు నర్సింహ యాదవ్, తహసీల్దార్ జమీల్, ఎంపీడీఓ రామయ్య, ఎంపీఓ భరత్, ప్రభాకర్‌రెడ్డి, బాల్‌రాజు పాల్గొన్నారు.

■ దోమలపెంటలో 370 దరఖాస్తులు అందాయని పంచాయతీ కార్యదర్శి జయంత్ తెలిపారు.

■ కొల్లాపూర్‌లో రెండో రోజు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగింది. మున్సిపల్ కమిషనర్ రాజయ్యతో పాటు, వైస్ చైర్ పర్సన్ మహిమూదాబేగంలు పరిశీలించారు.

■ తెలకపల్లి మండలంలోని పెద్దూరు, ఆలేరు, కార్వంగ, లక్నారం గ్రామాలలో ప్రజాపాలన నిర్వహించారు. కార్వంగలో 331, లక్నారంలో 289, పెద్దూరులో 130, ఆలేరులో 152 దరఖాస్తులను తీసుకున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలిపారు. ఎంపీఓ వెంకటయ్య, తహసీల్దార్ మురళీ మోహన్, నయాబ్ తహసీల్దార్ లక్ష్మణ్, ఏఓ సందీప్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

■ ఊర్కొండ మండలంలోని గుడిగానిపల్లిలో గ్రామసభ నిర్వహించారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పేదలను పారదర్శక పాలన అందిస్తామన్నారు. 332 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.సర్పంచ్ రజిత కృష్ణయ్య, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వీరస్వామి, పాల్గొన్నారు.

■ వెల్దండ మండలంలోని గుండాల, అల్లంతోట భావితండా, పోతేపల్లి గ్రామాల్లో 654 దరఖాస్తులు అందాయని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. తహసీల్దార్ రవికుమార్, సర్పంచులు ఉన్నారు.

■ మన్ననూర్ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ప్రజలకు ప్రజాపాలనపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ రామ్మోహన్, సర్పంచ్ శ్రీరాం, ఎంపీటీసీలు రహీం, శ్రీనివాసులు, బాలమ్మ, ఎంపీఓ వెంకటయ్య, కార్యదర్శి భీముడు, ఎంఈఓ సీతారాం నాయకులు వెంకటరమణ, శివాజీ, తుల్చానాయక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

■ కోడేరు మండలం రేకులపల్లిలో ఎంపీడీఓ బాల చంద్రసృజన, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.



తాడూరు మండలం యాదిరెడ్డిపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీ సీఈఓ ఉష



కొల్లాపూర్‌లోని ఎనిమిదో వార్డులో



తెలకపల్లి మండలం పెద్దూరులో



ఊర్కొండ మండలం గుడిగానిపల్లిలో



నాగర్‌కర్నూల్ మండలం మంతటిలో

సభ్యత్వ నమోదు చేసుకోండి



వెల్దండ: సహకార సంఘంలో రైతులు సభ్యత్వం తీసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రావు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ఎన్నికల్లో ఓటుహక్కు పొందడానికి రైతులకు సభ్యత్వం తప్పనిసరి అన్నారు. రూ.350 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మట్ట వెంకటయ్యగౌడ్, శేఖర్‌ముదిరాజ్, నాగులు నాయక్, రాఘవేందర్‌రెడ్డి, గండయ్య ఉన్నారు.

గ్యాస్ ఏజెన్సీ వద్ద మహిళల నిరసన



తెలకపల్లి: మండల కేంద్రంలోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద శుక్రవారం మహిళలు నిరసన వ్యక్తం చేశారు. వినియోగదారులు గ్యాస్ అప్‌డేట్ కోసం మహిళలు ఉదయం ఏజెన్సీ వద్దకు చేరుకున్నారు. వేలిముద్రల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని దీంతో వారు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ మురళీ మోహన్ ఇండేన్ గ్యాస్ డీలర్‌తో మాట్లాడి లబ్ధిదారులను సముదాయించారు. వేలిముద్రల కోసం గడువు అంటూ ఏమి లేదని ఎవరు కూడా తొందరపడొద్దని సూచించడంతో మహిళలు శాంతించారు.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతు

కొల్లాపూర్: నెల రోజుల నుంచి పట్టణంలోని 17వ వార్డులో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ అవుతూ నీరు వృథాగా పోతోంది. దీంతో వార్డులో పలు నివాసాలకు తాగునీరు అందడం లేదు. పలుమార్లు స్థానికులు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం వార్డు కౌన్సిలర్ మానపాడు కృష్ణమూర్తి స్పందించి మున్సిపల్ సిబ్బందితో పైప్‌లైన్ మరమ్మతు పనులను చేయించారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తానని కౌన్సిలర్ పేర్కొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

అచ్చంపేట: పట్టణంలో రూ.కోటి నిధులతో చేపట్టనున్న నూతన అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన రూ.10లక్షల విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మగౌడ్, కౌన్సిలర్ గౌరిశంకర్, నర్సింహ్మారావు, రాజేందర్, కటకం రఘురాం, మండికారి బాలాజీ పాల్గొన్నారు.

రాజీవ్ కాలనీ అభివృద్ధి చేస్తాం

పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 139వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా విష్కరణ చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

పథకాల అమలుకు కట్టుబడి ఉన్నాం

లింగాల: గ్యారంటీ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ప్రజాపాలన అమలులో భాగంగా రెండో రోజు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన హాజరయ్యారు. దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిర్పతయ్య, ఆర్డీఓ గోపీరాంనాయక్, డీపీఓ కృష్ణ, తహసీల్దార్ ఉమ, ఎంపీడీఓ గీతాంజలి, నాయకులు శ్రీనివాసరావు, లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాసరాథోడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



లింగాల మండలం జీల్గుపల్లిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

గ్రామ పంచాయతీ ప్రారంభం

మండలంలోని జీల్గుపల్లిలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీ లింగమ్మ, నారాయణగౌడ్, సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, డీపీఓ కృష్ణ, ఎంపీడీఓ గీతాంజలి, ఎంపీటీసీ బాలమణెమ్మ, నాయకులు నాగేశ్వర్‌రావు, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాసరాథోడ్, సర్పంచు కొత్త ప్రసన్న, వెంకటయ్య, ప్రజలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వెల్దండ: మండలంలోని కొట్ర ఎక్స్‌రోడ్డు వద్ద శాస్త్ర ఇంటర్నేషనల్ పాఠశాలల్లో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి అగ్నిమాపక కేంద్రం అధికారి దేవేందర్‌రెడ్డి అకస్మికంగా అగ్ని, విద్యుత్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్లలో సిలిండర్లు పేలడం, విద్యుత్ ప్రమాదాలు జరిగి మంటలు వ్యాప్తి చెందితే అగ్నిమాపక కేంద్రాలకు సమాచారం అందించాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాస్, మైబు, విక్రమ్, ఖాజామైనోద్దీన్, పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, రవితేజ, జాకీర్‌పాషా, మల్లేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీపీఐ పోరాట ఫలితంతోనే సంక్షేమ ఫలాలు

తెలకపల్లి: సీపీఐ పోరాట ఫలితంగానే పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కేశవులు గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దపల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులేనన్నారు. సాయుధ పోరాటం ఫలితంగా పేదలకు 650 ఎకరాల భూమిని పంచారన్నారు. కార్యక్రమంలో పెరుమాళ్ల భగవంతు, బుగ్గ స్వామి, కొండలయ్య, జానకి రాములు గౌడ్, బోయ రాములు, నిరంజన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేశవులు గౌడ్

ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్ హాజరై ఎస్‌ఎఫ్‌ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నూతన విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1970లో కేరళ రాష్ట్ర రాజధాని త్రివేండ్రంలో ఎస్‌ఎఫ్‌ఐ ఏర్పడిందన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ఎస్‌ఎఫ్‌ఐ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, ఉదయ్‌కిరణ్, నాగరాజు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న తారాసింగ్

నేడు ప్రజాభవన్‌లో ప్రజావాణి

అచ్చంపేట: పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 30న శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతారని పేర్కొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

వెల్దండ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని యూత్ మండల అధ్యక్షుడు యాదగిరి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిందని రేషన్‌కార్డు పేరుతో ప్రజలను తప్పుదోవపట్టిస్తుందన్నారు. కొత్తగా రేషన్ కార్డు లేకుంటే సంక్షేమ పథకాలు ఎలా అందిస్తారని ప్రశ్నించారు. కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండి ప్రభుత్వంపై పోరాటం చేసి అర్హులందరికి పథకాలు అందేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజునాయక్, గజినిశ్రీను, కృపానందం, రఘుగౌడు, దశరథం ఉన్నారు.

మరదలిపై బావ దాడి: కేసు నమోదు

బల్మూర్: మరదలిపై బావ దాడి చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి వివరాల ప్రకారం మండలంలోని మహదేవ్‌పూర్‌కు చెందిన పార్వతమ్మకు ఆమె బావ వెంకటయ్య మధ్య భూ పంపకాలలో విషయంతో ఒకరికొకరు దూషించుకున్నారు. మాటమాట పెరిగి వెంకటయ్య పార్వతమ్మపై దాడి చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆరు గ్యారంటీలను నెరవేరుస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

తాడూరు: ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ వాగ్దానాలను తప్పనిసరిగా నెరవేరుస్తామని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని యాదిరెడ్డిపల్లిలో పాల్గొని ఆయన మాట్లాడారు. పేదలను విస్మరించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హులకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో బెదిరింపులు తప్పా ప్రజల సంక్షేమంపై దృష్టి సారించలేదని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ పక్షపాతం వహించమని పేర్కొన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రోహిణి, సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యాసామర్థ్యాల మెరుగుకు కృషి

తెలకపల్లి: విద్యార్థుల విద్యా సామర్థ్యాల మెరుగుకు కృషి చేస్తామని ఎంఈఓ చంద్రుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలకపల్లి, లింగాల మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాల్లో విద్యార్థులకు నిర్వహించిన బేస్‌లైన్ పరీక్షల వివరాలను పాఠశాలల వారీగా అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో బోధించాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, లింగాల, తెలకపల్లి మండలాల అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ చంద్రుడు

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత



తెలకపల్లి: ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత కలుగుతుందని టీటీడీ ప్రోగ్రాం మేనేజర్ ఉత్తరపల్లి రామాచారి అన్నారు. మండల కేంద్రంలోని గురుబ్రహ్మేంద్ర స్వామి అచల పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి టీటీడీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఆశ్రమ అర్చకులు పోలోజు రామాచారీ, రామన్‌గౌడ్, పుష్ప, సరస్వతి, రాధిక, శ్రీదేవి, అంజనమ్మ, వెంకటాచారి, సుగుణమ్మ, మహిళా భక్తులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షతలకు పూజలు



కొల్లాపూర్: పట్టణంలోని రామాలయానికి అయోధ్య రామతీర్థట్రస్టు నుంచి అక్షతలను శుక్రవారం విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కలశాలలో తీసుకొచ్చిన అక్షతలకు ఆలయ అర్చకులు రాఘవేంద్రాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని వివిధ వైష్ణవ దేవాలయాలకు ఆ కలశాలను పంపించారు. జనవరి 1వ తేదీ నుంచి 15వతేదీ వరకు కలశాలలోని బియ్యపు గింజలను భక్తులకు పంపిణీ చేయనున్నట్లు వీహెచ్‌పీ నాయకులు తెలిపారు. 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం రోజున హిందువులు తమ ఇళ్లముందు దీపాలు వెలిగించాలని కోరారు. కార్యక్రమంలో బొమ్మరిల్లు భాస్కర్, ఆకుతోట సుదర్శన్‌శెట్టి, డీలర్ శ్రీనివాసులుశెట్టి, గుగ్గిళ్ల వెంకటయ్య ఉన్నారు.